సాక్షి
విశాఖపట్నం
శనివారం । 10 । మే । 2025

విశాఖ వాసుల్లో ఉద్విగ్న క్షణాలు

యుద్ధం ఉద్వేగం



రక్షణ కవచం 'ఈఎన్సీ'



ఘాజీ సముద్రమట్టంలో తూర్పు నావికాదళం సత్తా
రెండో ప్రపంచ యుద్ధంలో హార్బర్‌పై జపాన్ బాంబు దాడి
ఇప్పటికీ ఉన్న నాడు నిర్మించిన బంకర్లు
నాటి స్మృతులను గుర్తు చేసుకుంటున్న నగర వాసులు

• 1942 ఏప్రిల్ 6వ తేదీ.. సూర్యోదయంతో పాటు మృత్యువు కూడా బాంబుల రూపంలో విశాఖ తీరాన్ని తాకింది. హార్బర్ వర్క్‌షాప్ బంకర్ సమీపంలో జపాన్ జారవిడిచిన బాంబు కారణంగా ఎనిమిది మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. బర్మాను జపాన్ ఆక్రమించిన వెంటనే.. విశాఖపట్నం తదుపరి లక్ష్యం అవుతుందని చాలా మంది ఊహించారు. ఈ బాంబుల దాడితో నగరంలో భయాందోళనలు నెలకొని ప్రజలు ఊర్లకు తరలివెళ్లారు. ఆంధ్రా యూనివర్సిటీకి చెందిన భవనాలను బ్రిటిష్ సైన్యం తమ ఆధీనంలోకి తీసుకుని.. సైనిక కార్యకలాపాలకు ఉపయోగించుకుంది.

• 1971లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో విశాఖపట్నం మరో కీలక ఘట్టానికి వేదికైంది. తూర్పునావికాదళం అమ్ములపొదిలోని ఐఎన్ఎస్ విక్రాంత్‌ను లక్ష్యంగా చేసుకుని డిసెంబర్ 4న పాకిస్తాన్‌కు చెందిన పీఎన్ఎస్ ఘాజీ సబ్‌మెరైన్ కరాచీ నుంచి సుమారు 4,800 కిలోమీటర్లు ప్రయాణించి విశాఖ తీరానికి చేరుకుంది. అయితే తూర్పు నావికాదళం అప్రమత్తతతో ఐఎన్ఎస్ రాజ్‌పుత్ చేతిలో ఘాజీ సబ్‌మెరైన్ తీరానికి కేవలం 2–2.5 కిలోమీటర్ల దూరంలోనే సముద్రం పాలైంది. ఈ ఘటనలో ఘాజీలోని 93 మంది సిబ్బంది జలసమాధి అయ్యారు. దీని అవశేషాలు 100 మీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. ఈ చారిత్రక విజయానికి గుర్తుగా విశాఖ తీరంలో 'విక్టరీ ఎట్ సీ' స్మారక స్థూపం నిర్మించారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌ను కాపాడుకోవడంలో తూర్పునావికాదళం చూపిన తెగువ చిరస్మరణీయం.

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం

దేశంలో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో.. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే విశాఖపట్నం ఆ ప్రభావానికి లోనవుతోంది. 1971లో పాకిస్తాన్‌తో యుద్ధం సమయంలోనూ, రెండో ప్రపంచయుద్ధ సమయంలోనూ విశాఖపట్నం వార్తల్లో నిలిచింది. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వం విశాఖపట్నంపై ప్రత్యేక దృష్టి సారించింది. 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా భారత బలగాలు తమ సత్తాను ప్రదర్శిస్తున్న వేళ.. విశాఖపట్నంలో ప్రజలను యుద్ధానికి సన్నద్ధం చేసేందుకు పలు ప్రాంతాల్లో విన్యాసాలు నిర్వహించారు. తూర్పు తీరంలో కీలకమైన స్థావరంగా ఉన్న విశాఖ తీరాన్ని తూర్పు నావికాదళం నిరంతర గస్తీతో సురక్షితంగా ఉంచుతుందనే విశ్వాసాన్ని నగర ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు తూర్పు నావికాదళం ఆధీనంలో ఉన్న అదే ఐఎన్ఎస్ విక్రాంత్ కరాచీ వైపు మోహరించిందనే వార్తలు నగర ప్రజల్లో నరనరాన ఉద్వేగాన్ని రగుల్చుతున్నాయి.


ఘాజీ

నా జీవితంలో మరిచిపోలేని సంఘటనలివి..



నేను 1939లో జన్మించాను. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో విశాఖను ఒక ముఖ్యమైన పట్టణంగా అభివృద్ధి చేశారని మా అమ్మానాన్నలు చెప్పేవారు. 1942 ఏప్రిల్ 6న జపాన్ విశాఖ హార్బర్‌పై బాంబులతో దాడి చేసింది. ఈ విషయాన్ని నేను పెద్దయిన తర్వాత నాన్న చెప్పారు. ఈ దాడిలో పోర్టులో ఒక కాంక్రీట్ పైప్ కొద్దిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ఆ సమయంలో అందరినీ భీమిలి తీర ప్రాంతంలోని తలారి, పొట్నూరు, దాకమర్రి ప్రాంతాలకు తరలించి ఆశ్రయం కల్పించారు. 1971 ఇండో-పాక్ యుద్ధం నాటికి నేను పెద్దవాడినే. నేను ఎక్కువ చదువుకోలేదు కానీ.. ఆర్మీలోకి వెళ్లాలని చాలా ఆశపడ్డాను. అయితే మా అమ్మానాన్నలు నన్ను వెళ్లనివ్వలేదు. నేను హార్బర్‌లో పనిచేసేవాడిని. ఆర్మీపై ఉన్న మక్కువతోనే హార్బర్‌లో పనిచేస్తూనే హోంగార్డ్స్‌కి సెక్షన్ కమాండర్‌గా సేవలందించాను. 1971లో పాకిస్తాన్‌కు చెందిన ఘాజీ జలాంతర్గామిని మన సైన్యం సముద్ర మట్టం చేసింది. ఆ సమయంలో నేను పాతనగరం సెయింట్ అలోసిస్ స్కూల్‌కు ఎదురుగా ఒక చిన్న గుడారంలో ఉండేవాడిని. పెద్ద ఎత్తున ప్రజలు విశాఖను వదిలి వెళ్లిపోయారు. మేము మాత్రం ఎక్కడికీ వెళ్లకుండా ఆ గుడ్డి దీపం వెలుగులోనే ఉండిపోయాం. నాకు ఇప్పుడు 87 ఏళ్లు. నేను పుట్టింది.. పెరిగింది.. చదువుకుంది..ఉద్యోగం చేసింది.. సమాజ సేవ చేస్తున్నది అంతా విశాఖలోనే. నెహ్రూ, గాంధీ అంటే నాకు చాలా అభిమానం. ఈ రెండు సంఘటనలు విశాఖ చరిత్రలో.. నా జీవితంలో మర్చిపోలేనివి.

– కదిరి అప్పారావు, మాజీ కార్పొరేటర్, మత్స్యకార సంఘం నాయకుడు

– దాబాగార్డెన్స్/విశాఖ విద్య

సివిల్ డిఫెన్స్ శిక్షణ


ఎడ్వర్డ్ పాల్

1971లో పాకిస్తాన్‌తో యుద్ధం అనివార్యమని స్పష్టమైన నేపథ్యంలో.. నగర ప్రజలను యుద్ధానికి సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా చిత్రాలయ సినిమా హాల్ సమీపంలోని మున్సిపల్ కార్యాలయంలో సివిల్ డిఫెన్స్ కార్యాలయాన్ని నెలకొల్పారు. యుద్ధం సంభవించినప్పుడు ఎలా వ్యవహరించాలనే దానిపై నగరవాసులకు ఇక్కడ శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా జాలరిపేట నివాసితులతో తూర్పు నావికాదళ అధికారులు నిరంతర సంప్రదింపులు జరిపారు. సముద్ర మార్గంలో ఎవరైనా కొత్త వ్యక్తులు పడవల్లో కనిపిస్తే తక్షణమే సమాచారం అందించాలని వారికి సూచించారు. జాలరిపేట వాసులకు ఈ విషయంలో ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు. 'ఆ సమయంలో ఐఎన్ఎస్ విక్రాంత్ విశాఖ తీరానికి వచ్చిందని అప్పటి తూర్పు నావికాదళ వైస్ అడ్మిరల్ నీలకంఠ కృష్ణన్ ప్రచారం చేయించారు' అని ఎడ్వర్డ్ పాల్ వివరించారు. అంతే కాకుండా పప్పు దినుసులు, బియ్యం, కూరగాయలు, పాలు వంటి నిత్యావసరాలను నిల్వ చేసుకోవాలని మైకుల ద్వారా ప్రజలకు విస్తృతంగా తెలియజేశారు. యుద్ధ సన్నాహాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు లైట్లు ఆర్పేయడం(బ్లాక్ అవుట్) వంటి కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ సమాచారంతో ప్రజలు కిరోసిన్, కొవ్వొత్తులు కొనుగోలు చేసి దాచుకున్నారని పాల్ గుర్తు చేసుకున్నారు.

యుద్ధకాలపు అనుభవాలు


బంకర్


బాంబు

రెండో ప్రపంచ యుద్ధ సమయంలో విశాఖపై జపాన్ దాడి తప్పదని ముందుగానే ఊహించారు. 1942 జనవరిలో బర్మా, ఫిబ్రవరిలో సింగపూర్‌లను జపాన్ ఆక్రమించడంతో, వారి తదుపరి లక్ష్యం భారతదేశ తూర్పు తీరంలోని కీలక నగరమైన విశాఖపట్నం అని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో నగరంలోని యూరోపియన్లు రైళ్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. ముందు జాగ్రత్త చర్యగా విశాఖపట్నం అంతటా బంకర్లు నిర్మించారు. వీటిలో కొన్ని ఆర్కే బీచ్ పరిసరాలు, దసపల్లా హిల్స్ ప్రాంతాల్లో ఇప్పటికీ చూడవచ్చు. ఆ సమయంలో నెలకొన్న పరిస్థితులను భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంపద(ఇన్‌టాక్) సంస్థకు చెందిన ఎడ్వర్డ్ పాల్ 'సాక్షి'కి వివరించారు. 'దాడిని ఎదుర్కొనేందుకు నగరంలో సరైన ఆయుధ సంపత్తి లేదు. జపాన్ సైన్యం టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, పవర్ హౌస్‌లతో పాటు హార్బర్‌లోని నౌకలపై బాంబులు వేసింది. ఈ దాడిలో ఎనిమిది మంది మరణించారు. దాడి జరుగుతున్న సమయంలో, నౌకల్లోని పాత తుపాకులతో ఎదురుదాడికి ప్రయత్నించినా.. జపాన్ విమానాలు వాటి పరిధిలో లేకపోవడంతో అవి నిష్ఫలమయ్యాయి. పోర్టు నగరంపై దాడి జరుగుతుందని తెలిసినప్పటికీ తగిన ఆయుధాలను మోహరించలేదని ఇది స్పష్టం చేస్తుంది. ఆనాటి దాడిలో మరణించిన వారి పేర్లతో కూడిన శిలాఫలకాన్ని విశాఖపట్నం మ్యూజియంలో, అలాగే జారవిడిచిన ఒక పేలని బాంబును కూడా మ్యూజియంలో భద్రపరిచారు. ప్రజలు ఎడ్లబళ్లు, సైకిళ్లు, కాలినడకన నగరాన్ని విడిచి వెళ్లారు. అధికారులు మాత్రం తమ కుటుంబ సభ్యులను గ్రామాలకు పంపి.. విధుల్లో కొనసాగారు. ఆంధ్రా యూనివర్సిటీ భవనాలను ఖాళీ చేయించి బ్రిటిష్ సైన్యం వినియోగించుకుంది. యూనివర్సిటీని తాత్కాలికంగా గుంటూరు, విజయవాడలకు తరలించారు.' అని పాల్ వివరించారు. అయితే 1971 నాటి పాకిస్తాన్‌తో యుద్ధ సమయంలో విశాఖపట్నంపై పెద్దగా ప్రభావం పడలేదని పాల్ అన్నారు. 1942 నాటి ఘటనతో విశాఖపట్నంకు రెండు ప్రయోజనాలు చేకూరాయని పేర్కొన్నారు. నగరానికి వచ్చిన సైనిక బలగాల నీటి అవసరాలను తీర్చడానికి ఆర్మీ ఇంజినీర్లు గోస్తనీ తాగునీటి పథకాన్ని నిర్మించారు. రోజుకు 4 లక్షల గ్యాలన్ల నీటిని సరఫరా చేసే ఈ పథకాన్ని యుద్ధానంతరం మున్సిపాలిటీ వినియోగించుకుంది. అలాగే మేహాద్రి గెడ్డపై ఒక వంతెనను కూడా నిర్మించారని పాల్ ఆనాటి సంగతులను పంచుకున్నారు.


విక్టరీ ఎట్ సీ

హింసను తిప్పికొట్టాల్సిందే.



పాకిస్తాన్ అనాగరిక హింసను ప్రేరేపిస్తూనే ఉంటుంది. బలం లేకున్నా.. దొంగదారుల్లో మన సైన్యం నైతికతను దెబ్బతీయాలనే కుటిల ప్రయత్నాలు చేయడం వారికి అలవాటు. వారికి సరైన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది. ఆపరేషన్ సిందూర్ విజయవంతంతో భారత సైన్యానికి మనమంతా మద్దతుగా నిలవాల్సిన తరుణమిది. పాకిస్తాన్‌ను దీటుగా ఎదుర్కొనే సత్తా మనకు ఉంది. త్రివిధ దళాల వ్యూహరచనలో పాకిస్తాన్ చిత్తుకావడం తథ్యం.

– మేజర్ జయ ప్రకాష్, సుబేదార్, ఏయూ ఆర్మీ వింగ్

మనమంతా ఒక్కటయ్యే తరుణమిది



సైనిక చర్య మన దేశ సార్వభౌమత్వాన్ని, భద్రతను కాపాడటానికి చాలా అవసరం. ఇది సమర్థనీయమని దృఢంగా విశ్వసిస్తున్నాం. అమాయక పౌరులపై పాకిస్తాన్ ఉద్దేశపూర్వకంగా దాడి చేసింది. ఇటువంటి చర్యలు దేశ శాంతికి తీవ్ర ముప్పు. పాకిస్తాన్ చర్యలను దీటుగా ఎదుర్కోవడానికి భారతీయులంతా ఒక్కటయ్యే తరుణమిది.

– ఎం.ఎస్.వి.విశ్వనాథం, 2(ఏ)సీటీఆర్, ఎన్‌సీసీ చీఫ్ ఆఫీసర్

సాయుధ దళాలకు మద్దతుగా నిలుద్దాం



వ్యక్తిగత విభజనలు, ప్రయోజనాలకు అతీతంగా మన సాయుధ దళాలకు మద్దతుగా నిలవాలి. దేశంలోని పౌరులు, ప్రధానంగా యువత కీలక భూమిక పోషించాల్సిన తరుణమిది. ప్రభుత్వం, పరిపాలన అధికారులు జారీ చేసే అన్ని ఆదేశాలను కచ్చితంగా పాటించాలి. సామాజిక సామరస్యాన్ని, జాతీయ ఐక్యతను దెబ్బతీసే కుట్రను ఓడించడంలో చురుకైన పాత్ర పోషించాలి. ఈ సవాలు సమయంలో మనమందరం దేశ భద్రత, సమగ్రత, గౌరవానికి మద్దతుగా ఐక్యంగా నిలబడదాం.

– డాక్టర్ ఎస్.ఎం.యుగంధర్, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్, ఆంధ్ర యూనివర్సిటీ

న్యూస్‌రీల్

హెచ్ఎస్ఎల్‌కు ప్రతిష్టాత్మక అవార్డు



అవార్డును అందుకుంటున్న హెచ్ఎస్ఎల్ డైరెక్టర్ కమడోర్ రాకేష్‌ప్రసాద్

విశాఖ సిటీ : హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్(హెచ్ఎస్ఎల్) డిజిటల్ దిశగా అడుగులు వేయడంలో అత్యుత్తమ ప్రతిభకు మరోసారి గుర్తింపు లభించింది. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 10వ పీఎస్‌యూ అవార్డుల ప్రదానోత్సవంలో హెచ్ఎస్ఎల్‌కు అవార్డు దక్కింది. సంస్థలో ఐటీ అప్లికేషన్లు, సంస్కరణలను విజయవంతంగా అమలు చేసినందుకు గాను ఐటీ సర్వీస్ మేనేజ్‌మెంట్ అవార్డును సొంతం చేసుకుంది. ఈ అవార్డును సంస్థ డైరెక్టర్(కార్పొరేట్ ప్లానింగ్ అండ్ పర్సనల్) కమడోర్ రాకేష్ ప్రసాద్ అందుకున్నారు.

విశాఖ డెయిరీ పాల ధరల పెంపు



విశాఖ డెయిరీ పాలు, పాల పదార్థాలు

అక్కిరెడ్డిపాలెం: విశాఖ డెయిరీ పాల ధరలను పెంచుతున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. పెరిగిన ధరలు శనివారం నుంచి అమల్లోకి వస్తాయి. హోమోజినైజ్డ్ డబుల్ టోన్డ్ పాలు(500 మి.లీ) రూ.25 నుంచి రూ.26కు, హోమోజినైజ్డ్ డబుల్ టోన్డ్ పాలు(లీ) రూ.50 నుంచి రూ.52కు, హోమోజినైజ్డ్ టోన్డ్ పాలు (500 మి.లీ) రూ.27 నుంచి రూ.28కు, హోమోజినైజ్డ్ టోన్డ్ పాలు(లీ) రూ.54 నుంచి రూ.56కు, టోన్డ్ పాలు (500 మి.లీ) రూ.27 నుంచి రూ.28కు, స్టాండరైజ్డ్ పాలు(500 మి.లీ) రూ.30 నుంచి రూ.31కు, ఫుల్ క్రీమ్ పాలు (500 మి.లీ) రూ.32 నుంచి రూ.33కు, ఫుల్ క్రీమ్ పాలు (లీ) రూ.63 నుంచి రూ.66కు, హోమోజినైజ్డ్ టోన్డ్ పాలు–గంగ (500 మి.లీ) రూ.28 నుంచి రూ.29కు, హోమోజినైజ్డ్ డబుల్ టోన్డ్ పాలు–గంగ(500 మి.లీ) రూ.26 నుంచి రూ.27కు, టోన్డ్ పెరుగు (180 గ్రా.) రూ.14 నుంచి రూ.15కు, టోన్డ్ పెరుగు (కిలో) రూ.64 నుంచి రూ.66కు, డబుల్ టోన్డ్ పెరుగు (900గ్రా.) రూ.54 నుంచి రూ.56కు పెరిగినట్లు యాజమాన్యం తెలిపింది.

11, 12 తేదీల్లో ఆర్జిత సేవలు రద్దు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఈనెల 11, 12 తేదీల్లో ఆర్జిత సేవలన్నీ రద్దు చేస్తున్నట్లు దేవస్థానం ఏఈవో ఎస్. ఆనంద్‌కుమార్ తెలిపారు. 11న స్వామి మాస జయంతి, 12న వైశాఖ పౌర్ణమి సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. 12న నమ్మాళ్వార్ తిరునక్షత్రం పూజలు, రెండో విడత చందనం సమర్పణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

డీఎస్సీ ఆన్‌లైన్ శిక్షణ దరఖాస్తు గడువు పెంపు

ఎంవీపీకాలనీ : డీఎస్సీ (ఎస్జీటీ) అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు సర్దార్ గౌతు లచ్చన్న బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.శ్రీదేవి తెలిపారు. అభ్యర్థులైన బీసీ, ఈడబ్ల్యూసీ అభ్యర్థులు బీసీ స్టడీ సర్కిల్‌లో దరఖాస్తులు అందజేయాలన్నారు. వివరాలకు 94925 69177 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. దరఖాస్తుకు తుది గడువును త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు.

ఏయూ హాస్టళ్లు ఖాళీ చేయాల్సిందే..

రిజిస్ట్రార్ ధనుంజయరావు

విశాఖ విద్య : ఆంధ్ర విశ్వవిద్యాలయం క్యాంపస్‌లోని పరీక్షలు ముగిసిన విద్యార్థులంతా హాస్టళ్లు ఖాళీ చేయాలని రిజిస్ట్రార్ ధనుంజయరావు ఆదేశించారు. క్యాంపస్ హాస్టల్స్‌ను శనివారం సాయంత్రం నుంచి తాత్కాలికంగా మూసివేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం సెలవుల్లో హాస్టళ్ల భవనాలకు మరమ్మతులు చేపట్టడానికి, అదేవిధంగా వేసవి కాలం నేపథ్యంలో ఎదురవుతున్న నీటి కొరత ఇబ్బందులతోపాటు భద్రతాపరమైన కారణాలతో హాస్టళ్లను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు తెలిపారు. హాస్టళ్ల నిర్వహణపై ఏయూ అధికారులు ప్రిన్సిపాల్, చీఫ్ వార్డెన్లు, ఇంజినీరింగ్ అధికారులతో విస్తృతంగా చర్చించి వారి సూచనలకు అనుగుణంగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నామన్నారు.

అడ్డొచ్చింది.. కూల్చేశాం

• పెచ్చుమీరుతున్న కూటమి నేతల ఆగడాలు
• మంచినీటి ట్యాంక్ కూల్చివేత

పెందుర్తి: పెందుర్తి నియోజకవర్గంలో అధికార కూటమి నాయకుల ఆగడాలకు అంతులేకుండా పోతోంది. మండలంలోని గొరపల్లిలో పాత మంచినీటి పథకం ట్యాంక్‌ను జనసేన, టీడీపీ నాయకులు రాత్రికి రాత్రే కూల్చేశారు. తమ సొంత అవసరాలకు ఈ ట్యాంక్ అడ్డు వస్తుందన్న కారణంతో, పంచాయతీ, మండల పరిషత్ అధికారుల అనుమతి లేకుండా దౌర్జన్యకాండకు దిగారు. సొంత నిధులతో జేసీబీని సమకూర్చి ట్యాంక్‌ను కూలగొట్టారు. అర్ధరాత్రి వరకు ఆ శిథిలాలను తొలగించేందుకు ప్రయత్నించారు.

ఇదెక్కడి దౌర్జన్యం?


సాధారణంగా పంచాయతీ పరిధిలో ఉన్న ఏ పాత భవనం, మంచినీటి పథకం, ఇతర ప్రభుత్వ నిర్మాణాలను కూలగొట్టాలంటే నిబంధనల ప్రకారం పంచాయతీ తీర్మానం తప్పనిసరి. అదే సమయంలో మండల పరిషత్ అనుమతి కూడా ఉండాలి. కానీ, ఇటీవల కాలంలో నియోజకవర్గంలో ఆ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. రెండు నెలల క్రితం జెర్రిపోతులపాలెంలో కల్యాణ మండపం నిర్మించడానికి ఏకంగా అంగన్‌వాడీ కేంద్రం భవనాన్నే కూల్చేయడానికి కూటమి నాయకులు ప్రయత్నించారు. తాజాగా గొరపల్లిలో స్థానిక జనసేన, టీడీపీ కార్యకర్తలు దగ్గరుండి మరీ మంచినీటి పథకం ట్యాంక్‌ను కూల్చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో కొల్లి వెంకట్రావును వివరణ కోరగా, గొరపల్లిలో మంచినీటి పథకం ట్యాంక్ కూల్చివేతకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదని తెలిపారు. పంచాయతీ నుంచి సదరు ట్యాంక్ కూల్చివేతకు ప్రతిపాదన లేదని సర్పంచ్ గొరపల్లి శ్రీను తెలిపారు.


గొరపల్లిలో కూటమి నాయకులు కూల్చేసిన మంచినీటి పథకం

నేను పీకే తాలుకా..తలచుకుంటే లేపేస్తా...!

• ఓ వైద్యుడిపై పవన్ కల్యాణ్ అభిమాని వీరంగం
• ప్రశ్నించినందుకు దౌర్జన్యం

దాబాగార్డెన్స్ : నేను పవన్ కల్యాణ్ తాలూకా? నీవెవ్వడివిరా? నేను తలచుకుంటే లేపేస్తా.' అంటూ ఓ వైద్యుడిపై పీకే అభిమాని విరుచుకుపడ్డాడు. ఆ వైద్యుడు కన్నీటితో తన ఆవేదనను సాక్షి వద్ద వెలిబుచ్చాడు. ఏం జరిగిందో ఆయన మాటల్లోనే..పాతనగరం ఫిషింగ్ హార్బర్ వద్ద హోమియో క్లినిక్ నడుపుతున్నా. మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో క్లినిక్ మూసి, ఇంటికి వెళ్తున్న సమయంలో ఓ అభాగ్యురాలు తన చంటి పిల్లలతో మండుటెండలో ఆకలితో అలమటిస్తుంటే.. బిస్కెట్స్, కూల్ డ్రింక్స్ ఇచ్చాను. ఆనందంగా స్వీకరించిన పిల్లలు సమీపంలోని మరిడిమాంబ ఆలయం షెల్టర్ వద్దకు తినుకుంటూ వెళ్లడంతో ఓ ద్విచక్రవాహనదారుడు స్పీడ్‌గా వచ్చి సడన్ బ్రేక్ వేశాడు. 'ఎందుకు అంత స్పీడ్? ఇది వీధి కదా.. కొంచెం నెమ్మదిగా వెళ్లొచ్చు కదా.. అని ప్రశ్నించా..అంతే ఆ యువకుడు రెచ్చిపోయి.. 'నేను పవన్ కల్యాణ్ తాలూకా.. నీవెవ్వడివిరా నన్ను ప్రశ్నిస్తున్నావ్? నేను తలచుకుంటే లేపేస్తా' అంటూ దౌర్జన్యం చేశాడని డాక్టర్ రియాజ్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశాడు.


డాక్టర్ రియాజ్

స్పీడ్ బ్రేకర్లు వేసుంటే సమస్యే ఉండేది కాదు..

ఈ ప్రాంతంలో ఓ వైపు మరిడిమాంబ ఆలయం.. కొంత దూరంలో యాసీన్ బాబా దర్గా ఉన్నాయి. ఇటు మరిడిమాంబ ఆలయానికి వెళ్లే భక్తులు, యాసీన్ బాబా దర్గాకు వచ్చే ముస్లింలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఇటు గుండానే వెళ్తుంటారు. ద్విచక్ర వాహన చోదకులు స్పీడ్‌గా వెళ్తున్న నేపథ్యంలో స్పీడ్ బ్రేకర్లు వేయాలని జీవీఎంసీ జోనల్ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని డాక్టర్ రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు.

తొలుత ఓటమి.. రీకౌంటింగ్‌లో గెలుపు

బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వెంకటరమణ విజయం

విశాఖ లీగల్: గత మార్చి 28న జరిగిన విశాఖ న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో కౌంటింగ్‌లో తప్పిదం వల్ల జూనియర్ సభ్యుడిగా ఓటమి పాలైన మొల్లేటి వెంకటరమణ.. రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించిన ఓట్ల రీకౌంటింగ్‌లో విజయం సాధించారు. మార్చి 28న ఎన్నికలు ముగిసిన అనంతరం అదే రాత్రి 11 గంటలకు ఎన్నికల అధికారి జి.ఎం.రెడ్డి ఫలితాలు ప్రకటించారు. జూనియర్ సభ్యుల ఎన్నికల్లో మొల్లేటి వెంకటరమణ ఓటమి చెందినట్లు ఆయన వెల్లడించారు. దీనిపై వెంకటరమణ ఎన్నికల అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి స్పందనా రాలేదు. ఎన్నికల అధికారి తన ఫిర్యాదును పట్టించుకోలేదని పేర్కొంటూ వెంకటరమణ రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన బార్ కౌన్సిల్ విచారణ అనంతరం జూనియర్ న్యాయవాదుల ఓట్లను తిరిగి లెక్కించాలని ఎన్నికల అధికారిని ఆదేశించింది. ఈ మేరకు జీఎం రెడ్డి శుక్రవారం ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ నియమించిన ముగ్గురు సీనియర్ సభ్యుల కమిటీ(ఎన్.కాళిదాసు రెడ్డి, వైద్యుల రవీంద్ర ప్రసాద్, ఎస్.ఎస్.వాసు) పర్యవేక్షణలో రాత్రి 9 గంటల సమయానికి లెక్కింపు పూర్తయింది. రీకౌంటింగ్‌లో మొల్లేటి వెంకటరమణ తన సమీప ప్రత్యర్థిపై 450 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రీ కౌంటింగ్ ఫలితాలను జి.ఎం.రెడ్డి అధికారికంగా ప్రకటించకుండా.. రహస్యంగా సీల్డ్ కవర్‌లో రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు పంపించారు. వెంకటరమణ గెలుపొందడంతో న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అవకతవకలకు తావు లేకుండా ఎన్నికలు నిర్వహిస్తామని నూతన న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె. శ్రీనివాస్ తెలిపారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా చేసిన పొరపాట్ల వల్ల వెంకటరమణ మొదట నష్టపోయారని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని జి.ఎం.రెడ్డి స్పష్టం చేశారు.

నగరంలో నాకాబందీ

విశాఖ సిటీ : నగరంలో అన్ని ప్రాంతాల్లో పోలీసులు నాకా బందీ నిర్వహించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు విస్తృత తనిఖీలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం 7 నుంచి అర్ధరాత్రి వరకు వాహనాలతో పాటు బస్టాండ్, రైల్వేస్టేషన్, లాడ్జిల్లో కూడా తనిఖీలు నిర్వహించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్, అధిక లోడ్‌తో ఉన్న వాహనాలపై దృష్టి పెట్టడమే కాకుండా వాహన రికార్డుల పరిశీలించారు. మొత్తం 42 కూడళ్లలో 1,942 వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో సరైన రికార్డులు లేని ఐదు వాహనాలను సీజ్ చేశారు. హెల్మెట్లు లేని 31 మంది ద్విచక్ర వాహనదారులపైన, 9 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్, నలుగురిపై మోటర్ వెహికల్ కేసులు నమోదు చేశారు.

'టౌన్ ప్లానింగ్'కు 8 వినతులు

దాబాగార్డెన్స్: జీవీఎంసీలో శుక్రవారం నిర్వహించిన టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరానికి 8 వినతులు వచ్చాయి. సిటీ ప్లానర్ మీనాకుమారి ఫిర్యాదులు స్వీకరించారు. జోన్-1 నుంచి ఒకటి, జోన్-2 నుంచి 2, జోన్-3 నుంచి ఒకటి, జోన్-4 నుంచి ఒకటి, జోన్-5 నుంచి 2, జోన్-7 నుంచి ఒక్క ఫిర్యాదు అందింది.

చికెన్ ధరలు



చికెన్ (కిలో) (వెన్‌కాబ్)	
ఫారం ధర	: రూ.120
బ్రాయిలర్ (లైవ్)	: రూ.140
స్కిన్	: రూ.250
స్కిన్‌లెస్	: రూ.260

కందిపప్పు జాడేది

- రేషన్ డిపోల్లో పంపిణీ ఊసే లేదు
- ఈ నెలా లబ్ధిదారులకు నిరాశే
- బియ్యం, పంచదార మినహా ఇతర సరకులు శూన్యం
- హామీ నిలబెట్టుకోలేని కూటమి ప్రభుత్వం



మహారాణిపేట : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా.. రేషన్ దుకాణాల ద్వారా పూర్తి స్థాయి నిత్యావసర వస్తువుల పూర్తిస్థాయి పంపిణీ జరగడం లేదు. ఎన్నికల ముందు చంద్రబాబు రేషన్ డిపోల ద్వారా అనేక రకాల సరకులు అందిస్తామని ఇచ్చిన హామీలు నీటిమూటలా మిగిలిపోయిందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అర్బన్ డీఎస్‌వో పరిధిలో మధురవాడ, ఆనందపురం, భీమిలి, పద్మనాభం, పెందుర్తి వంటి ప్రాంతాలు ఉన్నాయి. జిల్లాలో 5,12,619 తెల్ల రేషన్ కార్డులు ఉండగా, 625 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో కందిపప్పు సరఫరా

గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ ద్వారా క్రమం తప్పకుండా కందిపప్పు సరఫరా జరిగేదని లబ్ధిదారులు గుర్తుచేస్తున్నారు. అప్పట్లో ప్రతి కార్డుదారుడికి కిలో కందిపప్పు అందేది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు ధరలు ఆకాశాన్నంటుతుండటంతో (రూ. 130–150).. రేషన్ ద్వారా తక్కువ ధరకు లభిస్తుందనే ఆశతో ఎదురు చూస్తున్న సామాన్యులకు నిరాశ తప్పడం లేదు.

బహిరంగ మార్కెట్లో అధిక ధర

ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు ధరలు ఎక్కువగా ఉన్నాయి. నాణ్యమైన కందిపప్పు ధర రూ. 130 నుంచి రూ. 150 వరకు పలుకుతోంది. ఈ ధరలకు కందిపప్పు కొనుగోలు చేసి తినే స్థోమత సామాన్య ప్రజలకు లేదు. కాబట్టి ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా తక్కువ ధరకు కందిపప్పును విక్రయించాల్సిన అవసరం ఉంది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ డిపోలను పూర్తి నిర్వీర్యం చేసంఐది. బియ్యం, పంచదార మినహాయించి మిగిలిన సరకులు ఇవ్వడం లేదు. గత అక్టోబర్, జనవరి నెలల్లో మాత్రమే కందిపప్పును పంపిణీ చేశారు. ఆ తర్వాత నుంచి సరఫరా నిలిచిపోయింది. అధికారులు 'ఇదిగో కందిపప్పు, అదిగో కందిపప్పు' అంటూ కాలయాపన చేస్తున్నారు. జనవరిలో కిలో కందిపప్పును రూ. 67లకు పూర్తిగా కోటా ప్రకారం పంపిణీ చేశారు. అంతకుముందు దసరా సమయంలో అరకొరగా కందిపప్పు పంపిణీ చేశారు. జిల్లాలోని 5.12 లక్షల రేషన్ కార్డుదారులకు నెలకు సుమారు 512 టన్నుల కందిపప్పు అవసరం.

వాటర్ స్పోర్ట్స్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



రుషికొండ బీచ్‌లో ప్రారంభమైన కయాకింగ్

కొమ్మాది: రుషికొండ బీచ్‌లో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కెనాయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ పర్యవేక్షణలో శుక్రవారం వాటర్ స్పోర్ట్స్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమైంది. శాప్ చైర్మన్ రవినాయుడు ఈ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. విశాఖను వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి వేదికగా మారుస్తామన్నారు. ఇందుకోసం అత్యుత్తమ క్రీడా వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని, అంతర్జాతీయస్థాయిలో రాణించాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో కెనాయింగ్, కయాకింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బలరామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

భారత సైనికులకు మద్దతుగా సంఘీభావ యాత్ర



సంఘీభావ యాత్రలో పాల్గొన్న న్యాయవాదులు

విశాఖ లీగల్ : భారత సైనికుల వీరోచిత పోరాటానికి సంఘీభావంగా విశాఖ న్యాయవాదులు ప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కోర్టు ప్రధాన గేట్ నుంచి జగదాంబ వరకు ప్రదర్శన నిర్వహించారు. అఖిల భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సంఘీభావ ప్రదర్శన అఖిల భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.రామాంజనేయులు మాట్లాడుతూ భారత సైన్యం శత్రుసేనపై చేస్తున్న పోరాటానికి తాము జాతీయ స్థాయిలో మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న సింధూర పోరాటానికి న్యాయవాదులందరూ సంఘీభావం ప్రకటించారన్నారు. కార్యక్రమంలో వందలాదిగా న్యాయవాదులు పాల్గొన్నారు. అలాగే కోర్టు ప్రధాన గేటు దగ్గర ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రామాంజనేయరావు, వెంకటేశ్వరరావు, అల్లు సురేష్, మణి, భవాని, శ్రీధర్, చిట్టిబాబు, శ్రీరామ్మూర్తి, ఆనందరెడ్డి, ఎస్.వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంయూ కార్యాలయంపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి



కార్యాలయం ఆవరణ, ఫ్లెక్సీలను ధ్వంసం



ధ్వంసం చేసి పొదల్లోకి విసిరేసిన ఫర్నిచర్

ఎంవీపీకాలనీ : వాల్తేర్ ఆర్టీసీ డిపో ఎన్‌ఎంయూ కార్యాలయంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసినట్లు ఆ సంస్థ డిపో చైర్మన్ బండి రవి తెలిపారు. గురువారం రాత్రి డిపో ఆవరణలో ఉన్న తమ కార్యాలయంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి ఫర్నిచర్, కార్యాలయ ప్రాంగణాన్ని ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కార్యాలయం సిబ్బంది వచ్చి చూడగా పరిసరాలు చిందరవందరగా ఉండటంతో కుర్చీలు, ఇతర ఫర్నీచర్ వస్తువులు ధ్వంసమై ఉన్నాయన్నారు. ఫ్లెక్సీని సైతం చించేశారన్నారు. ఈ ఘటనపై ఎంవీపీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఎన్‌ఎంయూ డిపో యాజమాన్యంపై అక్కసుతోనే ఈ దాడికి పాల్పడినట్లు సంస్థ డిపో కార్యదర్శి వసంతరావు పేర్కొన్నారు.

విశ్వదాత పురస్కారం అందుకున్న గంట్ల



పురస్కారం అందుకుంటున్న గంట్ల శ్రీనుబాబు

విశాఖ సిటీ: విశాఖకు చెందిన సీనియర్ పాత్రికేయుడు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు గంట్ల శ్రీనుబాబు జాతీయ స్థాయి విశ్వదాత పురస్కారం అందుకున్నారు. విశ్వదాత కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో జరిగిన కార్యక్రమంలో కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కూన రాంజీ, ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా చేతుల మీదుగా గంట్లకు పురస్కారాన్ని అందజేశారు. వేద మంత్రాల మధ్య ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు అవార్డును పొందడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయీ అవార్డుల కంటే కాశీనాథుని పురస్కారం తనకు ఎంతో ప్రత్యేకమన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda — విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్, డి.నెం.30-10-32/2, శ్రీ సూర్య కాంప్లెక్స్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0891-2703644, 2569757. e-mail: visakh@bankofbaroda.com

అధీకృత అధికారి పేరు : శ్రీ బండి సత్య స్వామి కిరణ్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.7995565154

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా వారు ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/ఆధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించుటమైనది. ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు, అస్తుల వివరాలు, ఇ-వేలం తేదీ, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంపు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.

... విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్ఆర్‌ఓ పరిధి, పెందుర్తి మండలం, రాంపురం గ్రామం & పంచాయితీ, సర్వే నెం.91/6, ఖాతా నెం.241 లోని 107 చ.గజాలు లేదా 89.466 చ.మీ.ల స్థల విస్తీర్ణంలో ... సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2002/2023, తేది.29.03.2023 ప్రకారం ...

రిజర్వు ధర : రూ.43,31,000/- (అక్షరాల నలభై మూడు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.4,33,100/- (అక్షరాల నాలుగు లక్షల ముప్పై మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేదీ మరియు సమయం : 24-06-2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును.

పై ఆస్తులను తేది.10-05-2025 నుండి 23-06-2025 వరకు ఉ॥11.00 నుండి సా॥ 04.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm and https://baanknet.com లింకును రెఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క ఫోన్ నెం.0891-2754797, 2754240, మొబైల్: 7995565154 ను సంప్రదించగలరు.

తేది : 07-05-2025, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda — అసీల్‌మెట్ట బ్రాంచ్, (ISO-9001-2000) ప్లాట్ నెం.103, డి.నెం.47-7-41, 4వ లేన్, ద్వారకా నగర్, డైమండ్ పార్క్ దగ్గర, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం - 530016, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0891-2754240, 2703643. e-mail: asilme@bankofbaroda.com

అధీకృత అధికారి పేరు : శ్రీ ఎమ్‌వీఎస్ సుబ్రహ్మణ్యం (AGM), మొబైల్ నెం.7995565141

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

... విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం ఎస్ఆర్‌ఓ, భీమునిపట్నం తాలూకా మరియు మున్సిపాలిటీ, సంగివలస రెవెన్యూ గ్రామం, ... వార్డు నెం.15, బ్లాక్ నెం.39, సమీప డోర్ నెం.10-39-1, అసెస్మెంట్ నెం.1089008241, ... పట్టా నెం.27, సర్వే నెం.125/13 లోని 0.35 సెంట్లు లేదా 1694 చ.గజాలు లేదా 1422.96 చ.మీ.ల విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం ... సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1545/2014, తేది.16.04.2014 ప్రకారం ...

రిజర్వు ధర : రూ.1,05,19,000/- (అక్షరాల ఒక కోటి ఐదు లక్షల పంతొమ్మిది వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.10,51,900/- (అక్షరాల పది లక్షల యాభై ఒక్క వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేదీ మరియు సమయం : 24-06-2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును.

పై ఆస్తులను తేది.12-05-2025 నుండి 21-06-2025 వరకు ఉ॥11.00 నుండి సా॥ 04.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm and https://baanknet.com లింకును రెఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క ఫోన్ నెం.0891-2754797, 2754240, మొబైల్: 7995565141 ను సంప్రదించగలరు.

తేది : 07-05-2025, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకొను రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. ... "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై ...

ఋణగ్రహీత(లు) : 1. శ్రీ మోపాడ రాములు నాయుడు, ... డి.నెం.1-75, ... భీమునిపట్నం, ... విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531162. 2. శ్రీమతి జి. దుర్గ, ... 531162. డిమాండ్ నోటీసు తేది: 11-08-2023

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.02.05.2023 నాటికి రూ.23,11,880/- + తేది.03.05.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. ప్రస్తుత బకాయి మొత్తం: తేది.08-05-2025 నాటికి రూ.30,75,099/- + తేది.09.05.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

... విశాఖపట్నం జిల్లా మరియు భీమునిపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, భీమునిపట్నం మున్సిపాలిటీ & మండలం, తగరపువలస గ్రామం, ఎస్.నెం.29/11 లోని 4606 చ.గజాల మొత్తం విస్తీర్ణంలో 3224.20 చ.గజాలలో 46.34 చ.గజాలు లేదా 38.746 చ.మీ.ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల "రాయల్ ఎన్‌క్లేవ్" మొదటి అంతస్తు నందు 1120 చ.అ.ల (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ.అ.ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.202. ...

రిజర్వు ధర : రూ.27,54,000/- | ధరావత్తు : రూ.2,75,400/- | బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 29-05-2025 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-05-2025 నుండి 28-05-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింకును రెఫర్ చేయండి. ... M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టాట్యుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

తేది:08-05-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda — పెందుర్తి బ్రాంచ్, సుజాత నగర్ బస్టాప్ దగ్గర, 80 ఫీట్ రోడ్డు, పెందుర్తి, విశాఖపట్నం జిల్లా, ఆం.ప్ర-530001. ఫోన్: 0891-2702897, ఇ-మెయిల్: pendur@bankofbaroda.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

APPENDIX- IV-A [SEE PROVISO TO RULE 6 (2) & 8 (6)]

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)కు తెలియచేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) /హామీదారు(లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర/ఇ-వేలం తేది & సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువన పేర్కొనబడినవి.

వ. నెం.	ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	బకాయి మొత్తము	ఇ-వేలం తేది & సమయం	రిజర్వు ధర, ధరావత్తు & బిడ్ పెంపుదల మొత్తం
1	ఋణగ్రహీత : శ్రీ గాడి సోమరాజు, తండ్రి : లేటు గాడి మూర్తి రాజు, నివాసం ఫ్లాట్ నెం.503, 4వ అంతస్తు, ... విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530051. సహ-ఋణగ్రహీత : శ్రీ గాడి రోహిత్ రాజు, తండ్రి : గాడి సోమరాజు, నివాసం ఫ్లాట్ నెం.503, 4వ అంతస్తు, ... ఆంధ్రప్రదేశ్ - 530051.	గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు పెందుర్తి రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, చినముషిడివాడ గ్రామం యొక్క సర్వే నెం. 184/1ఎ ప్రకారం మొత్తం విస్తీర్ణం 2448.45 చ.గజాలలోని అవిభాజ్యమైన మరియు నిర్వచించని వాటాతో గల 32.70 చ.గజాలు లేదా 27.34 చ.మీ.లు ...	రూ. 15,75,293.85 పై ప్లస్ ...	తేది. 05-06-2025 మ॥ 02.00 ...	రిజర్వు ధర: రూ. 21,96,000/- ... బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/- ...

ఆస్తి తనిఖీ తేదీ & సమయం: తేది.10.05.2025 నుండి 04.06.2025, ఉ. 11:00 గం॥ల నుండి మ. 4:00 గం॥ల వరకు

అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల కొరకు ఈ వెబ్ సైట్ https://www.bankofbaroda.in/e-auction.htm ... Baanknet.com ... అధీకృత అధికారి ... ఫోన్ : 0891-2552472, 2726035, మొబైల్ నెం. 96625 58050 ...

తేది: 08.05.2025 ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా